జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 10 నవంబర్ 2026 పేజీలు : 8

పల్లె నుంచి మొదలైన చిరునవ్వుల ప్రస్థానం



ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

మరెందరికో ఆశాకిరణమవ్వాలి.

రేపటి నాయకత్వానికి పునాధి కావాలి.

చరిత్రలో నిలిచే ప్రజాభిమానాన్ని పొందాలి.



పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు



పాలేరు ఆర్.సీ నవంబర్09 ప్రజా జ్యోతి

రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో మంజూరు చేసిన ఇళ్లలో సుమారు 2 లక్షల 21 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొని, లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ - మిగతా5లో



పల్లెలపై మద్యం సిండికేట్ల క్వైరవిహారం!

బెల్టు దుకాణాల మాటున లక్షల వ్యాపారమా?

6

ఒకవైపు సిండికేట్ల జేబులు నిండుతుంటే..

మరోవైపు పేద కుటుంబాల బతుకులు చిద్రం!

యువత భవిష్యత్తుతో చెలగాటం..

ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణపై తీవ్ర విమర్శలు

ఏ.ఎం.సి చైర్మన్‌గా చల్లగుండ్ల నరసింహారావు.

సత్తుపల్లి నవంబర్09(ప్రజా జ్యోతి)



సత్తుపల్లి,వేంసూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా చల్లగుండ్ల నరసింహారావు పేరును ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రకటిం చారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు ఏఎంసి చైర్మన్గా నియమించడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రాజకీయ పరమైన ఆరోపణలు చేయవచ్చు కానీ, వాట్సాప్ లో ద్వారా మహిళలను కించపరిచే విధంగా విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అధికారం ముఖ్యం కాదని ,ప్రజా సమ స్యల పరిష్కారం అయ్యేవరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో ఘనంగా దీపావళి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన వందనం గ్రామ సర్పంచ్



చింతకాని నవంబర్ 09ప్రజాజ్యోతి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి, వారి కుటుంబాలతో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్న వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ అమరలపూడి శ్రీను, గ్రామ కార్యదర్శి అయినాల శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు ఎస్.కె. మోయిన్, గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో పండుగ ఆనందాలను పంచుకున్నారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ సందర్భంగా మరింత ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలతో కలిసి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నం పెద్ద శంకర్రావు, ఎస్.కె.జహర్మియా, కంసాని శంకర్రావు,గోరక వెంకట్ రెడ్డి, వేములపల్లి సూర్యం, ఆవుల సైదులు,మిట్టపల్లి కొండలరావు, లాకావత్ సత్యనారాయణ,లాకావత్ హరీష్,వేములపల్లి హరీష్, ఆవుల గోపి,ఎస్.కె. నాగూర్ పాషా,ఆవుల నాగరాజు,రాగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదివాస్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యా లయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే ((ప్రజాదివాస్) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూ వివాదాలు,కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు,భూ తగాదాల విష యంలో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

రావినూతలలో క్షుద్ర పూజల కలకలం

భయాందోళనలో తూర్పు తండావాసులు



బోనకల్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఓ ఇంట్లో క్షుద్ర పూజలు చేసిన సంఘటన సోమవారం స్థానికంగా కలకలం రేపాయి. మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పుతండాలో గుర్తుతెలియని వ్యక్తులు ఆ కుటుంబ సభ్యులు సోమవారం అర్ధరాత్రి నిద్రపోతున్న సమయంలో వారి ఇంటి ఆవరణలో ప్రవేశించి క్షుద్ర పూజలు చేశారు. ఇంటికి దక్షిణం పక్క గల్లీలో పసుపు, కుంకుమ చల్లి నిమ్మకాయలు కోసి పడేశారు. దీనితో పొద్దున్నే నిద్ర లేచి చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఆ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం సాయంత్రం మా కుటుంబ సభ్యులు దీపావళి సంబరాలు చేసుకొని నిద్రపోగానే సుమారు రెండు గంటల తర్వాత ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తమ ప్రహరీ గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని తెలిపారు. దీనితో ఒక్కసారిగా మేము భయాందోళనలకు గురయ్యామని అన్నారు. అసలే మా ఇంట్లో చిన్నపిల్లలు ఉండటంతో మాకు చాలా భయం భయంగా ఉందన్నారు. పొద్దున్నే లేచి చూడగానే ఇంటి సందులో పసుపు కుంకుమ నిమ్మకాయలు కోసి పడేయడం చూసి మా ఇంట్లో ఎవరో క్షుద్ర పూజలు చేసినట్లు వారు తెలిపారు.. నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చూసి భయాందోళనలకు గురిచేస్తున్నాయనీ వారు అంటున్నారు.

వృద్ధాశ్రమంలో యువనేత వీఎస్కే జన్మదినోత్సవం



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల కేంద్రంలో గల కరుణ నివాస్ వృద్ధాశ్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, యువనేత వేజండ్ల సాయికుమార్ (వీఎస్కే) జన్మదిన వేడుకలను వీఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ చిన్న వయసులో సాయికుమార్ మానవతా దృక్పథంతో తన ఫౌండేషన్ ద్వారా పేదలకు సాయం చేస్తూ, సేవభావంతో రాజకీయాలకు అతీతంగా యువతలో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. యువతలో పటిష్టమైన నాయత్వాన్ని తయారుచేయడానికి కృషి చేస్తున్న వేజండ్ల భవిష్యత్తులో మరెన్నో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీఎస్కే ఫౌండేషన్ నిర్వాహకులు కే సతీష్,గోపినాయక్, లక్ష్మా రెడ్డి, రవికుమార్,క్రాంతి కుమార్, శ్రీనివాసరావు,కృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్న ప్రభుత్వాలు

నల్గొండలో జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి,
సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మాడిపల్లి గోపాలరావు,



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని భూమి నుండి రైతులను దూరం చేసే విధంగా కుట్రలు పన్నుతుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మాడిపల్లి గోపాలరావు విమర్శించారు. మండల కేంద్రమైన ఎరుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనశీ నందు దూదిగం బసవయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రైతాంగ హక్కులు వ్యవసాయ రంగం రక్షణ కోసం దేశవ్యాప్తంగా సమరశీల ఉద్యమాలు నిర్వహించి సాగుదారులకు రక్షణ కవచంగా ఏఐకేఎస్ నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ పట్టణంలో 13 నెలలు చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. అఖిలభారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 16 17 18 తేదీల్లో నిర్వహించబడుతున్నాయని తెలిపారు.15వ తేదీన లక్ష మంది రైతులతో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించబడుతుందని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, షేక్ లాల, పెసరమల్లి ఈమెలమ్మ, నాగులవంచ వెంకటరామయ్య, పొట్టేటి వెంకటనారాయణరెడ్డి, అనుమోలు మోహన్రావు,షేక్ గాలిబ్,జానబీ,కూడెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

ప్రజావాణిలో తహసిల్దార్ చల్లూరి సుధాకర్ కు వినతి పత్రం అందజేసిన లబ్ధిదారులు
చొప్పకట్లపాలెం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ పేరుతో మోసం చేస్తున్నారు
ఇందిరమ్మ ఇళ్లపై సర్వే నిర్వహించి పేదలకు న్యాయం చేయండి
ప్రజావాణిలో అధికారులను కోరిన ఇందిరమ్మ ఇళ్ల నిజమైన లబ్ధిదారులు



బోనకల్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి నివసిస్తున్న మేము ఇల్లు లేక నిరుపేదలుగా ఉన్నామని, అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సోమవారం బోనకల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సోమవారం జరిగిన ప్రజావాణిలో తహసిల్దార్ చల్లూరి సుధాకర్, మిట్టపల్లి రవికుమార్, పసునూరి వినయ్ కుమార్ ల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఆ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇల్లు ఉన్నవారికి మళ్ళి ఇల్లు ఇస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మేము అన్ని విధాలుగా అర్హులమని, కానీ ఇందిరమ్మ కమిటీ వారు మా పేర్లను తొలగించి ఇల్లు ఉన్న వారికి ఇస్తూ మాకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో మా గ్రామంలో పేదలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మళ్లీ గ్రామంలో ఇల్లు ఉన్నవారికి, ధనవంతులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. మా గ్రామంలో ఇందిరమ్మ కమిటీల పేరుతో పేదలకు మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా మండిపడ్డారు. అధికారులు తక్షణమే మళ్లీ మా గ్రామానికి వచ్చి నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి నిజమైన అర్హులుగా ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ ప్రజావాణిలో కూడా తెలియజేస్తామన్నారు.
తహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ... అధికారులు మీ గ్రామానికి వచ్చి సర్వే నిర్వహించి లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. దీనితో చేపట్టిన నిరసనను విరమించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బోయినపల్లి ధనమ్మ, తెల్లబోయిన దీపిక, వడ్డే బోయిన శైలజ, రచ్చ నారాయణమ్మ, రచ్చ స్వప్న, మోర్ల కావ్య, గడపాకుల కస్తూరి, గడపాకుల లక్ష్మి, చామర్తి ఉష, చామర్తి మల్లేశ్వరి, బోయినపల్లి కాలిక, అమర్లపూడి రవి లు ఉన్నారు.

వంకాయలపాటి సుగుణమ్మ సంవత్సరీక కార్యక్రమనికి హాజరైన పలువురు నాయకులు



చింతకాని నవంబర్ 09ప్రజాజ్యోతి : టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ తల్లి సుగుణమ్మ సంవత్సరిక కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,సొసైటీ సీఈవో యాలమూడి శ్రీనివాసరావు, కెనడిరావు,నాగులవంచ గ్రామ పెద్దలు మద్దినేని వెంకటేశ్వరరావు,సిలివేరు సైదులు,మండేపూడి మదన్, నెల్లూరి రమేష్,వంకాయలపాటి కల్యాణ్, ఆలస్యం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ.



ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి బుచ్చిరెడ్డిపాలెం గ్రామ చెందిన మంద శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు 35 వేల రూపాయలు విలువ గల మైక్ సెట్ ను ఆలయ అర్చకులు, బ్రహ్మశ్రీ కాశావఝుల నరసింహమూర్తి చేతులు మీదుగా ఆలయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమల్ల రామ్మోహన్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడు తూ దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి మైక్ సెట్ వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. రేపు తెల్లవారు జామున నుండి కార్తీక మాసం ప్రారంభమవుతుందని, కట్టేరులో నీరు పుష్కలంగా ఉందని, తెలిపారు.

అక్షర యోధుడు - సమాజ సేవకుడు గుండాల కృష్ణ జన్మదిన వేడుకల శోభ!

ఖమ్మం జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో సేవామూర్తి గుండాల కృష్ణ జన్మదినోత్సవ సంబరాలు!

విద్య, రాజకీయం, సామాజిక రంగాల్లో చెరగని ముద్ర వేసిన దార్శనికుడు: ఎస్.బి.ఐ.టి విద్యాపీఠంలో వినూత్న కార్యక్రమాలు

మకుటం లేని మహారాజుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు.









ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జన హృదయ విజేత జన్మదినం: ఖమ్మం రాజకీయ, విద్యా రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నిత్య సేవకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎ.ఎం.సి.చైర్మన్,ఎస్.బి.ఐ.టి ,ఆర్.జె.సి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. సేవా యజ్ఞంగా వేడుకలు: కేవలం హంగామా, ఆడంబరాలకు పరిమితం కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరాగా నిలుస్తూ ఈ జన్మదిన వేడుకలను ఒక మహా సేవా యజ్ఞంగా మలచడం గుండాల కృష్ణ మానవతా దృక్పథానికి నిదర్శనం. జిల్లా నలుమూలల నుండి అభినందనలు, ఖమ్మం నగరం నుండి వైరా,ఇల్లెందు,మధిర,సత్తుపల్లి,కొత్తగూడెం నియోజక వర్గాల వరకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు, విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్.బి.ఐ.టి విద్యాసంస్థలు: గుండాల కృష్ణ విద్యా స్వర్ణ స్వప్నం నాణ్యమైన సాంకేతిక విద్యకు చిరునామా: గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యను అందుబాటు ధరల్లో అందించాలనే దృఢ సంకల్పంతో గుండాల కృష్ణ స్వర్ణభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ని స్థాపించారు.?వేలాది ఉద్యోగాల సృష్టికర్త క్యాంపస్ ప్లేసెమెంట్స్,ఎస్.బి.ఐ.టి కళాశాల కేవలం డిగ్రీ పట్టాలు ఇచ్చే కేంద్రంగా కాకుండా, గ్లోబల్ ఐటీ దిగ్గజాలైన టీసీస్ ,ఇన్ఫోసిస్ ,విప్రో ,అచ్చెంచర్ ,కాగనిజాంట్ వంటి ప్రముఖ కంపెనీల్లో ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు అత్యధిక ప్యాకేజీలతో ఉద్యోగాలు లభించేలా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగాన్ని తీర్చిదిద్దారు.

అత్యాధునిక మౌలిక వసతులు: ఎస్.బి.ఐ.టికి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలగా పేరుంది. అత్యాధునిక కంప్యూటర్ లాబ్‌లు, రోబోటిక్స్ మరియు ఏఐ రీసెర్చ్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీ,పరిశోధనా ప్రాంగణాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది: అనుభవజ్ఞులైన డాక్టరేట్, పిహెచ్‌డి కలిగిన అధ్యాపక బృందంతో విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానాన్ని అందించడంలో ఎస్.బి.ఐ.టి ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది.

ఆర్.జె.సి జూనియర్ కళాశాల వైభవం: ఇంటర్మీడియట్ విద్యలోనే విద్యార్థుల పునాది బలపడేలా ఆర్.జె.సి విద్యాసంస్థల ద్వారా ఎంసిసి,బైపిసి లో అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా గుండాల కృష్ణ ప్రత్యేక శిక్షణను అందుబాటులోకి తెచ్చారు.

కళాశాల ప్రాంగణంలో నూతన అధ్యాయం - సేవా కార్యక్రమాలు:

దాసరి దుర్గ భవాని వృద్ధాశ్రమంలో విద్యార్థుల సందర్శన,ఎస్.బి.ఐ.టి కళాశాలకు చెందిన విద్యార్థిని దాసరి దుర్గ భవాని నేతృత్వంలో విద్యార్థుల బృందం వృద్ధాశ్రమాన్ని సందర్శించింది.ఆత్మీయ అనురాగాలతో వృద్ధులతో సమయం గడిపి, ఒక రోజు పూర్తి అన్నదాన విరాళాన్ని అందజేశారు.?

విద్యతో పాటు మానవతా విలువలు: విద్యార్థులకు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత,వృద్ధుల పట్ల గౌరవం, దీనుల పట్ల కరుణ కలిగి ఉండాలనే గుండాల కృష్ణ సందేశానికి ఈ కార్యక్రమం ప్రతిరూపంగా నిలిచింది.

పచ్చదనం పర్యావరణ పరిరక్షణ: జన్మదిన సందర్భంగా ఎస్.బి.ఐ.టి ప్రాంగణంలో వందలాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని చాటారు.

ఎఫ్.ఎం. రేడియో ప్రారంభం: విద్యార్థుల సృజనాత్మకతకు ఊపిరి పోస్తూ,కళాశాల సమాచారాన్ని,విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఎస్.బి.ఐ.టి ప్రాంగణంలో నూతన ఎఫ్.ఎం. రేడియో స్టేషన్‌ను చైర్మన్ గుండాల కృష్ణ గారు అధికారికంగా ప్రారంభించారు.

దివ్యాంగుల నవ్వుల్లో వెలుగులు - మానవీయ కోణం

బల్లేపల్లి ఆశ్రమ సందర్శన:

బల్లేపల్లిలోని మానసిక దివ్యాంగుల నివాస కేంద్రాన్ని చైర్మన్ గుండాల కృష్ణ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలసి సందర్శించారు. ఆత్మీయ పలకరింపులు,అక్కడ ఉన్న దివ్యాంగులతో అత్యంత ఆప్యాయంగా గడిపి, యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన నిత్యావసరాలు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.అండగా ఉంటాననే హామీ, దివ్యాంగులకు సంక్షేమానికి పాటుపడుతున్న నిర్వాహకులకు ఎల్లవేళలా తమ విద్యాసంస్థల తరఫున, వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గుండాల కృష్ణ ప్రకటించారు.

మున్నూరుకాపు జె.ఎ.సి. అధ్వర్యంలో ఘన సత్కారం

మున్నూరుకాపు భవనంలో సంబరాలు: ఖమ్మం మున్నూరుకాపు భవనంలో మున్నూరుకాపు జె.ఎ.సి., జిల్లా మున్నూరుకాపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం వైభవంగా జరిగింది.

సత్కారం: గుండాల కృష్ణ సామాజిక సేవలను,కులమతాలకు అతీతంగా ఆయన అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ సంఘ ప్రతినిధులు, నాయకులు ఆయనను పూలమాలలు,శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

సామాజిక నాయకుడిగా కీర్తి: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి గుండాల కృష్ణ పడుతున్న తపన ప్రశంసనీయమని సంఘ నాయకులు కొనియాడారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో క్రియాశీలక పాత్ర

వ్యవసాయ మార్కెట్ కమిటీ

మాజీ చైర్మన్‌గా ముద్ర: మాజీ ఏఎంసీ చైర్మన్‌గా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి మద్దతు ధర లభించేలా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ఖమ్మం జిల్లా రైతాంగం గుర్తుచేసుకుంటుంది.?పార్టీకి వెన్నుముకగా గుండాల కృష్ణ: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధికి,నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ఆయన క్రియాశీలకంగా పనిచేశారు.

కార్యకర్తల పక్షపాతి: నియోజకవర్గాల వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనై ఉన్నాను అంటూ కొండంత అండగా నిలిచే నాయకుడు గుండాల కృష్ణ

రాజకీయ నాయకుల అభినందనలు: వైరా, ఇల్లెందు, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాలకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కృష్ణ రాజకీయ ప్రస్థానం ఎందరో యువ నాయకులకు ఆదర్శం. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతోనే ఆయన ప్రయాణం సాగుతుంది" అని కొనియాడారు.శుభాకాంక్షల వెల్లువ జన నీరాజనాలు "రాజకీయ రంగానికి నైతికతను, విద్యా రంగానికి నాణ్యతను, సామాజిక రంగానికి మానవత్వాన్ని జోడించి నడుస్తున్న దిట్ట గుండాల కృష్ణ

ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థన

గుండాల కృష్ణ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, పరిపూర్ణ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పలువురు నాయకులు,అభిమానులు తెలిపారు.

భవిష్యత్తుకు శుభాకాంక్షలు:

విద్యారంగంలోనూ,రాజకీయాల్లోనూ ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజా సేవలో నిరంతరం ముందంజలో ఉండాలని జిల్లా ప్రజలు, విద్యార్థి లోకం, బీఆర్ఎస్ శ్రేణులు మనసారా ఆకాంక్షించాయి.గుండాల కృష్ణ గా జన్మదినం అంటే కేవలం ఒక వ్యక్తి వేడుక కాదు అది ఖమ్మం జిల్లాలోని వృద్ధులకు ఆకలి తీర్చిన రోజు,దివ్యాంగుల ముఖాల్లో నవ్వులు పూయించిన రోజు,విద్యార్థుల్లో సేవా భావాన్ని రగల్చిన రోజు. సమాజానికి మేలు చేసే భావజాలమే ఆయనకు నిజమైన జన్మదిన కానుక!

ముత్యాల గూడెం గ్రామంలో ఘనంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ సంబరాలు

పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంకెన వాసు







పాలేరు ఆర్.సీ నవంబర్09 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఆదివారం నాడు దీపవలి పండుగను పురస్కరించుకొని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపులో భాగంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ" సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మంకెన శ్రీనివాస్ తో పాటు ముత్యాల గూడెం గ్రామ సర్పంచి పి.అశోక్, ఉపసర్పంచ్ పాసిని ప్రభాకర్ పలువురు వార్డు సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో పెద్ద ఎత్తున ఇల్లు ఇల్లు తిరిగి ఇంట్లో సంబరాల్లో పాల్గొని కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి మిఠాయిలు పంచుకొని వారి ప్రేమ ఆప్యాయతలను పంచుకున్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనూ ముత్యాల గూడెం గ్రామంలోనూ పేద ప్రజల కోసం తరతమ బేధాలు లేకుండా ఎటువంటి రాజకీయ విభేదాలు సైతం లేకుండా కుల మతాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్న విషయాలను వారి కుటుంబ సభ్యులు బంధువులతో పంచుకున్నారు బాంబులుకాల్చి సంబరాల్లో పాలు పంచుకున్నారు.

ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి

పాలక ప్రభుత్వ వాగ్దానాలు అమలు చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, నవంబర్ 9(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తయింది కానీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్లోని జరిగిన బోనకల్ ఆలపాడు గ్రామాల శాఖల సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ.. మహిళలకు ఇచ్చిన నెలకు 2500 పథకం మాటలలోనే మిగిలిపోయిందని కళ్యాణ లక్ష్మి తులం బంగారం పథకం ఆటో కార్మికులకు వ్యవసాయ కార్మికులకు 12,000 రూపాయల పథకం ఊసే లేదని రైతాంగ రుణం రద్దు రైతు భరోసా అరకొర చేసి చేతులు దులుపుకున్నారు ఫీజు రీయింబర్స్మెంట్ లేదని స్కాలర్షిప్లు సరిగా ఉండవు పాఠశాలల్లో కళాశాలలో యూనివర్సిటీలో సిబ్బంది నియామకం లేదని వ్యవసాయ కార్మికులకు జీవన మృతి కల్పించాలని పేద కౌలు రైతులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదు ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఫీజులు నియంత్రణ లేదు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కరువు బారిన రైతులందరినీ ఆదుకొని పశుగ్రాసం మంచినీటి కొరతను తీర్చాలని చౌక ధరల ధరల దుకాణం ద్వారా 12 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని గ్రామపంచాయతీ మున్సిపల్ హాస్పిటల్ కార్మికుల వేతనాలు బకాయిలు చెల్లించి వారందరి రెగ్యులర్ చేయాలని వ్యవసాయ కార్మికులకు లేబర్ చట్టాలు అమలు చేసి వారికి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మరోపక్క మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా ధరలు ఆకాశనగంటి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ధరలు అదుపు చేయాలని ఆ వైపున పాలక ప్రభుత్వం ఆలోచన చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరిగే



మార్గాలు ప్రభుత్వం చూడాలని ఆహార పదార్థాలు వంటగ్యాస్ రవాణా విద్యుత్ వైద్యం మరియు విద్యాకర్షణ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి సంపాదన కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేదని మరోవైపు దినసరి కూలీలు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని వినియోగదారులు కొనుగోలు శక్తి క్షీణించుకోవడంతో చిన్న వ్యాపారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబాలు వైద్య ఖర్చులను వాయిదా వేసుకుంటున్నారు అవసరమైన ఖర్చులు తగ్గించుకుంటున్నారు కేవలం బతకడం కోసమే ఆ పేదల అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేద ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు అమలు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ధరలు అదుపు చేయడంతో పాటు నీళ్ల నిధులు నియామకాలు ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రామారావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకిన పవన్ ,బెజవాడ నరేష్ ,తమ్మారపు వెంకటేశ్వర్లు, గుంపుల జయరాజ్, డిహెచ్పిఎస్ మండల నాయకులు కాకాటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రతి డివిజన్, వార్డు, గ్రామం, మండలం, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నామన్నారు ముఖ్యమంత్రి స్థాయి నుంచి మొదలుకొని వార్డు సభ్యుల వరకు అందరి భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇల్లు ఉండాలనేది ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి అన్నారు. పేద ఇంటి ఆడబిడ్డలు కోరుకున్న విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 40,000 కోట్ల భారీ బడ్జెట్ను కేటాయించామన్నారు. ఒక్కో లబ్ధిదారునికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ ఇళ్లను నిర్మించి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో 3వ విడత, 4వ విడతల్లో కూడా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లను అందజేస్తామని మంత్రి తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో కులం, మతం, ప్రాంతం లేదా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, పేదవాడిని అర్హతే ప్రామాణికంగా అందరికీ ఇళ్లు మంజూరు చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు, రాష్ట్ర ప్రజలందరికీ నా తరఫున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి టీ. సునీల్ రెడ్డి, మండల తహశీల్దార్ సైదులు, ఎంపీడీవో జశ్వంత్ కుమార్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాయకులు అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు



పాలేరుఆర్.సీ నవంబర్09 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని పాలేరులో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, మహిళలు , కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

పల్లెలపై మద్యం సిండికేట్ల స్వైరవిహారం!

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి నవంబర్ 09: పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది.. బెల్టు దుకాణాల వ్యాపారం విచ్చలవిడిగా విస్తరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు వ్యక్తులు సిండికేట్లుగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లో మద్యం విక్రయాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్రకే పరిమితమవుతోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. మద్యం వ్యాపారం ద్వారా కొందరి ప్రయోజనాలు నెరవేరుతుంటే, దాని మూల్యం మాత్రం సామాన్య కుటుంబాలు చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంటోందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

తిరుమలాయపాలెం మండలం లోని పలు

గ్రామాల్లో బెల్టు దుకాణాల నిర్వహణ వెనుక సిండికేట్ల ప్రమేయం ఉందనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. మద్యం సరఫరా నుంచి గ్రామాల్లో విక్రయాల వరకు ఒక వ్యవస్థీకృత పద్ధతిలో వ్యాపారం సాగుతోంది? ఎవరి అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోంది? నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతుంటే వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాల తీరుపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. రోజంతా కష్టపడి సంపాదించిన కూలీ డబ్బు కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు ఉపయోగపడాల్సింది పోయి మద్యానికి ఖర్చవుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. అప్పులు పెరిగి, ఆర్థిక పరిస్థితులు దిగజారి, భార్యాభర్తల మధ్య గొడవలు తీవ్రమవుతున్నాయి. ఇంటి పెద్ద మద్యానికి బానిసైతే ఆ కుటుంబం మొత్తం సంక్షోభంలోకి నెట్టబడుతోంది. ఒకరి వ్యసనం కుటుంబంలోని అందరి జీవితాలను శిక్షగా మారుస్తోంది. దేశానికి వెన్నెముక కావాల్సిన యువత మద్యం వ్యసనానికి బలవుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. చదువులు, ఉపాధి, లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన వయసులో మద్యానికి ఆకర్షితులవుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉంటే రేపటి తరాన్ని ఎలా కాపాడుకోవాలన్న ప్రశ్న తల్లిదండ్రులను వేధిస్తోంది. యువత శక్తిని అభివృద్ధికి వినియోగించాల్సిన సమయంలో వ్యసనాల వైపు మళ్లించే



పరిస్థితులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బెల్టు దుకాణాలపై నిఘా పెట్టి, అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాలపై ఫిర్యాదులు వస్తున్నా క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎందుకు ముమ్మరం కావడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సిండికేట్ల వెనుక ఉన్న వ్యక్తులెవరు? మద్యం ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు సాగుతున్నాయా? అన్న అంశాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. కేవలం దాడులు నిర్వహించినట్లు చూపించడం కాకుండా, అక్రమ వ్యాపార మూలాలను ఛేదించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

ఇప్పటికైనా చర్యలు తీసుకునేదెప్పుడు?

గ్రామాల్లో బెల్టు దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్రమ మద్యం సరఫరా మార్గాలను గుర్తించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. మైనర్లకు మద్యం విక్రయాలను అరికట్టాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి. ముఖ్యంగా గ్రామీణ కుటుంబాలను మద్యం దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. మద్యం విక్రయాల ద్వారా కొందరి వ్యాపార ప్రయోజనాలు నెరవేరవచ్చు. కానీ ఆ వ్యాపారం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమై, యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకూడదు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తు కంటే ఏ వ్యాపార ప్రయోజనమూ గొప్పది కాదు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు మేల్కొని క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి నాయకుల పరామర్శ

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి నవంబర్ 09: మండలంలోని హాస్నాబాద్ గ్రామానికి చెందిన మాగి వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. దీపావళి పండుగ రోజున వెంకటేష్ బచ్చోడు గ్రామం నుంచి హాస్నాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

వెంకటేష్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు కొవ్వూరి సత్తిరెడ్డి, కొవ్వూరు సందీప్, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, మరియు మోటపోతుల శ్రీనివాస్, మాగి వెంకన్న, పల్లి



అశోక్ తదితరులు ఆసుపత్రికి చేరుకున్నారు. బాధితుడిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, వెంకటేష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పండుగ వేళ జరిగిన ఈ ప్రమాదంతో బాధితుడి కుటుంబంలో ఆందోళన నెలకొంది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీ భేదాలు పక్కనపెట్టి బాధితుడిని పరామర్శించడం కుటుంబ సభ్యులకు కొంత ధైర్యాన్నిచ్చింది.

కారేపల్లి ఎస్సైగా రమేష్ బాధ్యతల స్వీకరణ.

కారేపల్లి, నవంబర్ 9, ప్రజా జ్యోతి : కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వీ.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం టూ టౌన్ ఎస్సైగా పని చేస్తున్న వీ.రమేష్ కారేపల్లికి బదిలీపై



వచ్చారు. ఆయన సింగరేణి సీఐ ఎన్.సాగర్ ను కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా పని చేసిన బైరు గోపి బదిలీ అయ్యారు . బదిలీ అయిన ఎస్సై గోపి మండలంలో అన్ని వర్గాల మన్ననలు అందుకున్నారు. రాజకీయాలకు అతీతంగా పని చేశారు. అన్ని వర్గాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగస్తుల తారతమ్యం లేకుండా చట్టం తన పని తాను చేసుకుంటా పోతుంది అనే విధంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందిన ఎస్సై బైరు గోపి. కొత్తగా వచ్చిన ఎస్సై రమేష్ ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

సింగరేణి ఏఐటీయూసీలో సీహెచ్ సంజీవ్‌కు నూతన బాధ్యతలు

అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా నియామకం

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో నియామక ప్రక్రియ



సత్తుపల్లి నవంబర్09(ప్రజా జ్యోతి) సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీలో నూతన బాధ్యతల కేటాయింపులో భాగంగా సెక్యూరిటీ విభాగానికి చెందిన సీహెచ్ సంజీవ్‌ను అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా నియమించారు. ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామక కార్యక్రమంలో జేవియర్ ఓసీ ఇన్‌చార్జి పీఓ సునీల్ వర్మ, ఎస్ఓఎం రాజేశ్వరరావు చేతుల మీదుగా సంజీవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వారి హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్మికులకు ఏ సమస్య ఎదురైనా అందుబాటులో ఉంటూ, వాటిని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో నూతన బాధ్యతలు అప్పగించిన ఏఐటీయూసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షుడు దారా భీమయ్య, జేవియర్ ఓసీ ఫిట్ కార్యదర్శి జి. నరసింహారావు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి టి. ఉపేంద్రాచారి, మైన్స్ కమిటీ సభ్యులు బి. సుధాకర్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

జల్లేపల్లిలో రెండో విడత ఇందిరమ్మ ఇంటికి ముగ్గు కార్యక్రమం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషితో అర్హులకు ఇళ్ల మంజూరు : గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్ల కిరణ్ కుమార్



తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి నవంబర్ 9 : ఎద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్ల కిరణ్ కుమార్ అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో కుమ్మరికుంట్ల వీరయ్యకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ, కృషితో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరవుతున్నాయని పేర్కొన్నారు. రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా జల్లేపల్లి గ్రామంలో తొలిసారిగా ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒక పేద కుటుంబానికి సొంతింటి నిర్మాణం ప్రారంభం కావడం ఆ కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే సందర్భమని పేర్కొన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కన్న కల అని, ఆ కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన జీవనం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జల్లేపల్లి గ్రామంలో మంజూరైన మిగిలిన ఇందిరమ్మ ఇళ్లకు కూడా త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నపరెడ్డి రవి, వార్డు సభ్యులు ఎలక వీరస్వామి, తేజావత్ ఉపేందర్, ఎల్లయ్య, రమేష్, వెంకన్న, బాబు, సుధాకర్, ఉపేందర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

పల్లె నుంచి మొదలైన చిరునవ్వుల ప్రస్థానం...

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి పల్లె నుంచి పయనమై పదవుల దాకా ఎదిగిన వాళ్ళు ఎందరో ఉన్నారు...కానీ పల్లె ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నిజమైన నాయకుడు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చవేజండ్ల సాయికుమార్(జంఎ) అనడంలో అతిశయోక్తి లేదు....

పట్టుమని పదిరోడ్లు కూడా లేని ఓ గిరిజన గ్రామం నుంచి జిల్లాస్థాయి రాజకీయ వేదికపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నాడు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండటం, పై స్థాయికి వెళ్లినా..మూలాలను మరువకపోవడం,పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించడం..ఇవన్నీ అతని వ్యక్తిత్వానికి నిలువుటద్దాలు.... రాజకీయాల్లో ఎదగడానికి వ్యూహాలు,పత్యర్థులు ఉండటం సహజం. ప్రస్తుత పరిస్థితుల్లో అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు, పన్నాగాలు ఎదురవ్వడం కూడా అత్యంత సహజం...వాటన్నింటిని చిరునవ్వుతూ అధిగమించడం కూడా రాజకీయ అతని సమర్థతే.. అడిగినవారికి లేదనుకుండా ఆపన్నాహస్తం అందించడం, చిన్నవయసు నుంచే దానధర్మాల్లో ముందుండటం, ఆలయాలకు విరాళాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ధర్మమార్గంలో తనవంతు సేవచేయడం...అతని సంపాదన కేవలం రాజకీయ గుర్తింపు కాదని, తన ప్రజల మనసుల్లో సంపాదించుకున్న అభిమానమని తన అభిమానులు చెప్తుంటారు... మీసాలు కూడా రాని వయస్సులో ఒక లేబర్ కాంట్రాక్టర్ గా మొదలై..తాజాగా కోట్లకు పడగలెత్తే ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఓనర్ గా మారడం వెనుక ఎన్నో నిద్రలేని రాత్రులు, అకుంఠితదీక్ష, పట్టువదలని మొండితనం,వెనకడుపేయని మనోధైర్యం ఉండాలి.... ఇవే లక్షణాలు ప్రజల మనసుల్లో స్థానం సంపాదించేందుకు,రాజకీయంగా ఎదిగేందుకు చాలా అవసరం. వీటన్నింటికి చవేజండ్ల సాయికుమార్ వద్ద ఉన్న ఒకే ఒక్క చమంత్రదండం అతని చిరునవ్వే!





అందుకే సమాజం నీకు కోకొల్లలుగా చపుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతోంది...

చనీ చిరునవ్వు...

మరెందరికో ఆశాకిరణమవ్వాలి..

మరెన్నో నిరుపేద కుటుంబాలకు భరోసా కావాలి...

నలుగురిని కలిపే,నడిపే నాయకత్వంగా మారాలి..

సరికొత్త మైలురాళ్లను అందుకోవాలి...

రేపటి సమాజాన్ని నడిపించే బలమైన శక్తిగా ఎదగాలి.

కాలం పదవులను మార్చవచ్చు...

రాజకీయ సమీకరణాలని మార్చవచ్చు..

కానీ మంచి మనసుతో సంపాదించుకున్న ప్రజాభిమానం మాత్రం తప్పకుండా ఒక చరిత్రను సృష్టిస్తుంది...

ఆ చరిత్ర నీకోసం ఎదురుచూడాలని,నీ చిరునవ్వుల ప్రస్థానం విజయ శిఖరాలను అధిరోహించాలని కాంక్షిస్తూ!

వద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో 2 లక్షలు ఎల్ఓసి అందజేత



ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు వెన్ను సంబంధిత సమస్యతో బాధ పడుతున్న బాధితురాలికి ఆపరేషన్ కు నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసి లేఖను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన టి.విజయ గత కొంతకాలంగావెన్ను నొప్పి సమస్యతో బాధపడుతోంది. నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం కొరకు సంప్రదించగా శస్త్ర చికిత్స చేయాలని ఆమెకు వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ప్రభుత్వ సహాయం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించగా ఆయన ప్రభుత్వానికి చేసిన సిఫారసు మేరకు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన లేఖను ఎంపీ వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితురాలికి అందజేశారు.

దూదేకుల ఆత్మగౌరవ భవన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కోరిన ఎస్ .కె. బడే సాహెబ్



లిచింతకాని నవంబర్ 09ప్రజాజ్యోతి :తెలంగాణ రాష్ట్ర దూదేకుల సంఘం కోసం హైదరాబాద్‌లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు, దూదేకుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దూదేకుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ప్రణాళిక, ఎనర్జీ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి భవన నిర్మాణానికి సంబంధించిన పనులను వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర నూర్‌భాషా సంఘం, బీసీ జేఏసీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, వందనం గ్రామ నివాసి ఎస్.కె. బడే సాహెబ్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి ఈ మేరకు వినతిపత్రం అంద జేశారు.దూదేకుల సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవనం నిర్మాణం త్వరగా పూర్తయితే రాష్ట్రంలోని దూదేకుల సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఈ సం దర్భంగా బడే సాహెబ్ తెలిపారు.భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జజ్జులరావుపేట ప్రజలకు సేవా కానుక.

సొంత ఖర్చులతో స్మశాన రథం, వాటర్ ట్యాంకర్ అందజేత

ప్రారంభించిన ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి

ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన మాజీ సర్పంచ్ మందడి పద్మ వెంకటరెడ్డి దంపతులు.



పాలేరు ఆర్.సీ నవంబర్09 ప్రజా జ్యోతి పదవులు ఉన్నా, లేకున్నా, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉంటేనే నిజమైన నాయకత్వానికి అర్థం ఉంటుందని కూసుమంచి మండల పరిధిలోని జుజ్జులరావుపేట గ్రామం మాజీ సర్పంచ్ మందడి పద్మ వెంకటరెడ్డి దంపతులు నిరూపించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, తమ సొంత ఖర్చులతో స్మశాన రథం, వాటర్ ట్యాంకర్‌ను సమకూర్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సేవా కార్యక్రమాలను ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా, పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ప్రజల అవసరాలను గుర్తించి సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. మందడి పద్మ వెంకటరెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో గ్రామానికి స్మశాన రథం, వాటర్ ట్యాంకర్ అందించడం అభినందనీయమని, వారి సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరశురాం, శ్యాంసుందర్ రెడ్డి, బాణోత్ రవి ,మాజీ ఎంపీటీసీ వాకా సుధారాణి, లోక్య తండ సర్పంచులు వడిత్య వెంకటేష్ నాయక్, బానోత్ నాగేశ్వరరావు , దాట్ల సతీష్, జజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కలకొండ పున్నయ్య, గ్రామ ఉపసర్పంచ్ గంగా భవాని, పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు బైకులు ఎదురెదురుగా ఢీ..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైత్రంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.అతనితో ఉన్న మామ సిద్ధారెడ్డికి కాలు విరగగా.. సీఎస్‌పురానికి చెందిన డ్రైవర్ పాశం వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రులకు తరలించారు. పాశం వెంకటేశ్వర్లును ఒంగోలు తరలించగా.. సిద్ధారెడ్డిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

మంచి కమ్యూనిస్టు ప్రజల కోసం నిరంతరం పోరాడాలి

బోనకల్ స్టడీ సర్కిల్ 100 వారాలు పూర్తి

సెమినార్‌లో బండారు రమేష్ పిలుపు



బోనకల్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): కమ్యూనిస్టులు నిరంతరం అధ్యయనం చేస్తూ, ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఖమ్మం జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు. మంచి కమ్యూనిస్టు తనను తాను ఎప్పటికప్పుడు సానబెట్టుకుంటూ, సమాజంలోని రుగ్మతలకు లోనుకాకుండా ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. బోనకల్ స్టడీ సర్కిల్ 100 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బోనకల్ మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన 'మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలి?' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బండారు రమేష్ కమ్యూనిస్టుల బాధ్యతలు, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ఉద్యమాల ప్రాధాన్యతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూర్జువా సమాజంలో అనేక రుగ్మతలు ఉన్నాయని, వాటికి కమ్యూనిస్టులు ప్రభావితం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధ్యయనంతో పాటు ప్రజల్లో మమేకమై వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. 'నేనే' అనే అహంకార భావన కమ్యూనిస్టులకు బద్ధశత్రువని, వ్యక్తిగత స్వప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.పార్టీ సూత్రాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజ హితం కోసం పనిచేయడమే నిజమైన కమ్యూనిస్టు లక్షణమని అన్నారు. మంచి కమ్యూనిస్టు తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ సమాజానికి వెలుగునివ్వాలని అభిప్రాయపడ్డారు. ఇందుకు మార్క్స్, లెనిన్ బోధించిన సిద్ధాంతాలు, సూత్రాలు మార్గదర్శకంగా నిలుస్తాయని వివరించారు.

నల్లగొండ రైతు మహాసభను జయప్రదం చేయాలి: బండారు

ఈ నెల 15వ తేదీన నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ బహిరంగ సభకు బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బండారు రమేష్ కోరారు.

15 మంది అధ్యయనకారులకు పుస్తకాల అందజేత...

సెమినార్ అనంతరం గత 100 వారాలుగా స్టడీ సర్కిల్‌లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయుల పేర్లను కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు చదివి వినిపించారు. స్టడీ సర్కిల్‌కు అత్యధిక వారాలు హాజరైన 15 మందికి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన 'రాజ్యాంగం ఒక విశ్లేషణ' పుస్తకాలను స్టడీ సర్కిల్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, బూర్గుల అప్పచారి, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బొప్పాల రమేష్, పిల్లలమర్రి ఝాన్సీ రాణి, కంసాని సూర్య ప్రకాష్ రావు, దొండపాటి సత్యనారాయణ, గద్దె రామారావు, బిళ్ళ విశ్వనాథం, కొమ్మినేని నాగేశ్వరరావు, కొండేటి అప్పారావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, వై. రామారావు, సిహెచ్. నాగేశ్వరరావు, చామర్తి వెంకటేశ్వర్లు, పొన్నం నాగేశ్వరరావు, పొన్నం రామకృష్ణ, పొన్నం ఉపేంద్ర, పి. కోటేశ్వరరావు, దారగాని కృష్ణమూర్తి, సిహెచ్. రమేష్, చెడే సాయిబాబా, కే. ప్రవీణ్, ఎస్. వంశీ, రచ్చ శివ, ఏసుపోగు బాబు, కొండ శ్రీనివాసరావు, కొంగర భూషయ్య తదితరులు పాల్గొన్నారు.